జగన్ వస్తేనే సంక్షేమం..అభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- జీవీఎంసీ 95వ వార్డులో విస్తృతంగా ప్రచారం



ఉక్కు సెక్టార్లలో ప్రచారం చేస్తున్న అదీప్‌రాజ్

పెందుర్తి: 'మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే గత ఐదేళ్లలో అందిన సంక్షేమం.. అభివృద్ధి సుస్థిరం అవుతాయి..సీఎంగా వైఎస్ జగన్ చేసిన సంస్కరణలకు ప్రతిఫలం ఉంటుంది. ప్రతీ నిరుపేద హాయిగా జీవనం సాగించగలడు. రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుంది..అదే మాయ కూటమి అబద్ధపు హామీలు నమ్మితే ప్రజలకు నష్టం జరుగుతుందని' ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. అందుకే ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ బలపరిచిన తనతోపాటు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అదీప్‌రాజ్ ప్రజలను అభ్యర్థించారు. జీవీఎంసీ 95వ వార్డులో కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆధ్వర్యంలో అదీప్‌రాజ్ గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. వార్డు పరిధిలోని చింతల గ్రహారం, గవరపాలెం కాలనీ, లక్ష్మీపురం, పోర్టు కాలనీ, చీమలాపల్లి, పోర్లుపాలెం, పాపయ్యరాజుపాలెం, గొల్లవిల్లివాని పాలెం ప్రాంతాల ప్రజలు అదీప్‌రాజ్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆయా ప్రాంతాల్లోని మహిళలు, వృద్ధులతో అదీప్‌రాజ్ ఆప్యాయంగా మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును గెలిపించాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు కాళ్ల గంగాధర్, దాడి అర్జున, మనాలత జోబ్‌దాస్, దాడి వెంకటలక్ష్మి, బొడ్డేడ జగదీష్(కొత్తిమీర) పెంటకోట శంకర్, కోరుబిల్లి జగదీష్(పెదరాయుడు), పులరమశెట్టి లక్ష్మణరావు, కాళ్ళ సురేష్, శరగడం లావణ్య, శెట్టిబోయిన ప్రకాష్, వడిసల జగన్, శెట్టిబోయిన జగదీష్, మనాలత రాజు, వెంకటప్రసాద్, వరహాలమ్మ, రవికుమార్, చిప్పల చందు, అయిత ఎర్రయ్య, కంచిబోయిన సంతోష్, ఆకుల గుణాకర్, రాపర్తి మాధవరావు, పాల్గొన్నారు.



చింతలగ్రహారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

ఉక్కు సెక్టార్లలో ..

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సెక్టార్లలో పెందుర్తి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అదీప్ రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాల నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, చిమ్మిటి అప్పారావు, వై. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చీమలాపల్లిలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్న మహిళలు, పార్టీ నాయకులు

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సమావేశానికి హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

పరవాడ: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శ్రమించాలని ఆ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. పరవాడలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బూడి ముత్యాలనాయుడుల విజయాన్ని ఏ ఒక్కరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రతీ గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీద ఉన్న భయంతోనే అన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. అధికారంలోకి రాలేనన్న భయంతోనే అమలు కాని హామీలు ఇస్తూ చంద్రబాబునాయుడు ప్రజను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. నీతివంతమైన పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికలు నీతికి అవినీతికి మధ్య జరుగుతున్న యుద్ధమని అభిప్రాయ పడ్డారు. పెందుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల కష్టాలను తీర్చడానికి అహర్నిశలు కష్టపడుతున్న అదీప్‌రాజ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు వర్గ విభేదాలు విడనాడి కలిసికట్టుగా పనిచేస్తే ఈ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సుబ్బారెడ్డిని ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పి.ఎస్.రాజు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సమావేశంలో పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు తిప్పల గురుమూర్తిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జయరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నదియా, వైస్ ఎంపీపీలు అప్పలరాజు, నాగేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న పార్టీ నేతలు



జోరుగా.. హుషారుగా..



దేశపాత్రునిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్



ఉపాధి కూలీలకు ఫ్యాను గుర్తు చూపిస్తున్న పార్టీ నాయకుడు గోపి

పరవాడ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఫ్యాను గుర్తు ఓటు వేయాలని కోరుతున్నారు.

- దేశపాత్రునిపాలెంలో పార్టీ సీనియర్ నాయకుడు కాసు అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేస్తే సంక్షేమ పథకాలు యథావిధిగా అందుతాయని వివరించారు.
- నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మీసీతారామయ్య, నాయకులు బండారుపాలెం, గంగునాయుడుపాలెం, మెట్టపాలెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బండారు శ్రీను, కస్నూరు నేస్తాలు, కస్నూరి నరేష్, రాజాన సత్యనారాయణ, డి.రాజేష్ పాల్గొన్నారు.
- వాడచీపురుపల్లి శివారు వెంకటాపురం గ్రామంలో వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు నాయకులతో కలిసి ప్రచారం చేశారు.
- రావాడ పంచాయతీలో వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సబ్బవరం:మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు,అభిమానులు ప్రచారం చురుగ్గా నిర్వహించారు. బుదిరెడ్లపాలెంలో మాజీ సర్పంచ్ బుదిరెడ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

- మొగలిపురంలో గండి రవి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,మహిళలు ఇంటింటి ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యడ్ల నాయుడు,ఐడీ బాబు తదితరులు పాల్గొన్నారు.
- బంగారమ్మపాలెంలో పార్టీ సీనియర్ నాయకుడు రాపేటి రాము ఆధ్వర్యంలో నాయకులు కోరుబిల్లి నూకరాజు,వెంకటరమణ,భీశెట్టి వెంకటరావు తదితరులు ప్రచారం చేశారు.



వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ అప్పలరాజు



వెన్నలపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అప్పారావు తదితరులు



సబ్బవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కర్రి బాబు తదితరులు

- సబ్బవరంలో పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా అదీప్‌రాజ్‌ను,ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు,నాయకులు యర్రొశెట్టి రాము,కొల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మొగలిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గండి రవి కుమార్ తదితరులు

దేవీపురంలో ఆధ్యాత్మిక సందడి



సహస్రాక్షి అమ్మవారు



అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని శ్రీయంత్ర మహామేరులోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి విశాఖలోని మల్కాపురం జనతా కాలనీ వాసులు గురువారం సారె తీసుకొచ్చి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. మల్కాపురం జనతా కాలనీలో దేవీపురం గురూజీచే ప్రతిష్ఠించిన జయదుర్గా అమ్మవారికి ఏటా మే నెలలో నిర్వహించే వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఈ సారెను దేవీపురంలోని అమ్మవారికి సమర్పించడం అనవాయితీగా వస్తోంది. మేళతాళాలతో పల్లకీ ఊరేగింపుగా దేవీపురంలోని అమ్మవారికి బియ్యం,పండ్లు, చీర, సారె తీసుకొచ్చి శ్రీయంత్ర మహామేరులో కొలువైన అమ్మవారికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. సామూహికంగా లలితా ఖడ్గమాల,కుంకుమార్చనలు చేశారు. గురుమాత అన్నపూర్ణమ్మ చేతుల మీదుగా పసుపు,కుంకుమలు,గాజులు,నూతన వస్త్రాలు అందుకొని తిరిగి ఊరేగింపుగా జయదుర్గ అమ్మవారితో తరలివెళ్లారు. సారె తీసుకొచ్చిన వారిలో కాలనీ వాసులు అప్పారావు,మరియదాసు,అప్పలరాజు, శివ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.గురుమాత అన్నప్రసాద వితరణ చేపట్టి చిరు బహుమతులతో సత్కరించారు.

ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించి దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ పాల్గొని మాట్లాడారు.

• వ్యవసాయం పండగే..

డెవలప్‌మెంట్ వాచ్



పెందుర్తి మండలం వాలిమెరక రైతు భరోసా కేంద్రం



పెందుర్తి మండలం గొరపల్లిలోని రైతు భరోసా కేంద్రం



రావలమ్మపాలెంలో రైతు భరోసా కేంద్రం

అన్నం పెట్టే రైతన్నకు ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలిచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి దశలోనూ అన్నదాతకు చేయూతనందించారు. వ్యవసాయాన్ని పండగ చేస్తానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు, ఇతర పరికరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్నారు. దుక్కు నుంచి నూర్పు వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవడంతో పండగ వాతావరణంలో రైతులు సేద్యం చేస్తున్నారు. నియోజక వర్గంలో మొత్తం 38(పెందుర్తి 9, పరవాడ 12, సబ్బవరం 17) రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా సేవలందిస్తున్నారు. ఆయా కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం ఒక్కో భవనానికి సుమారు రూ.23.94 లక్షల(నియోజకవర్గం మొత్తం ఆర్‌బీకేలకు రూ.9.10 కోట్లు) చొప్పున నిధులు కేటాయించింది. నియోజకవర్గంలోని సబ్బవరం, పరవాడ, పెందుర్తి మండలాల నుంచి నాలుగు విడతలకు గాను 22570 మంది రైతులకు దాదాపు రూ.90 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసింది. ఆర్బీకేల ద్వారా రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఎరువులు సకాలంలో అందిస్తున్నారు. అనుబంధ కమిటీల ద్వారా కూడా చేదోడువాదోడుగా నిలవడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– పెందుర్తి

క్యాలెండర్ ఆవిష్కరణ

పరవాడ: త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ గురువారం దేశపాత్రునిపాలెంలో ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపడం తనకెంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి జ్ఞాన వేదిక విశాఖ, విజయనగరం కమిటీ ఆనందాశ్రమం అధ్యక్షుడు శ్రీనివాస్, కె.త్రినాథరావు, గౌతమ్, శివకుమార్, జి.కృష్ణ సూరప్పుడు, జైరాం, గోవింద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

మద్యం బాటిళ్లతో ఇద్దరు అరెస్ట్

సబ్బవరం: సబ్బవరం, పరవాడ మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు ఎస్ఈబీ సీఐ పీడీ ప్రసాద్ గురువారం తెలిపారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించినట్టు చెప్పారు. పరవాడ మండలంలోని తానాం గ్రామంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగిన పాలిక భవానిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఆమె నుంచి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అదే విధంగా సబ్బవరం మండలంలోని తవ్వవానిపాలెంలో రాయవరపు రాము నుంచి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తానాంలో పట్టుబడిన మద్యం సీసాలు





అప్పన్న అన్నప్రసాద పథకానికి రూ.4 లక్షల విరాళం



దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు చెక్కు అందజేస్తున్న అక్షయ ఆస్పత్రి ప్రతినిధి

సింహాచలం: చందనోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం శాశ్వత అన్నప్రసాద పథకానికి గురువారం నగరంలోని న్యూకాలనీలోని అక్షయ ఆస్పత్రి యాజమాన్యం రూ.4 లక్షల విరాళం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణకు చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

మద్యం సీసాలు, సారా స్వాధీనం

పరవాడ: మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన కోరంగి పైడిరాజు వద్ద 20 మద్యం సీసాలు, తాడి గ్రామానికి చెందిన జె.నాగేశ్వరరావు వద్ద 15 మద్యం సీసాలు, తానాం గ్రామానికి చెందిన దుంగల నాయుడు వద్ద 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ టి.మల్లేశ్వరరావు తెలిపారు. అలాగే తానాం గ్రామంలో నివాసం ఉంటున్న ఒడిశాకు చెందిన జె.కాసులయ్యను 4 లీటర్ల సారాతో అరెస్ట్ చేసినట్టు చెప్పారు.

ఉపాధి కూలీలతో అన్నంరెడ్డి శిరీష భేటీ



వాలిమెరకలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సర్పంచ్ శిరీష

పెందుర్తి: ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తరఫున వాలిమెరక జుత్తాడ పంచాయతీలో ఆయన సతీమణి, రాంపురం సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష ప్రచారం చేశారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో భేటీ అయ్యారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. సర్పంచ్ బొడ్డు చంద్రవతి, పెందుర్తి మండల జేసీఎస్ కన్వీనర్ బొడ్డు సూర్యప్రకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536/2011 (Public Interest Foundation & Ors. Vs Union of India and Anr.)

Name and address of Candidate : ANNAMREDDY ADEEP RAJ, D.No.11-42, Chakalaveedhi, Rampuram, Pendurthi, Anakapalli District. Pincode : 531173.

Name of the Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY

Name of the Election: GENERAL ASSEMBLY ELECTIONS

Name of the Constituency : 31 - PENDURTHI ASSEMBLY

I, **Mr. Annamreddy Adeep Raj** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
Sl No.	Name of the Court	Case No. and Status of Case	Section(s) of Acts concerned and brief description of Offences(s)	Name of the Court & Date(s) of Order(s)	Description of Offence(s) and Punishment imposed
1	CC 179/2018, Principal Junior Civil Judge, Visakha patnam	FIR No. 402/2017 Pendurthi Police Station, Visakha patnam	U/S 309 of IPC Attempt to commit suicide - is under trial	Not APPLICABLE	Not APPLICABLE
2	CC 293/ 2022 VI Metro politan Magistrate for Railway Court Visakha patnam	FIR No : C3C/1242 (9) 2016, The sub-inspector RPF outpost, Kottavalasa	US 147 and 174 (a) of the Railways Act 1) Trespass and refusal to desist from trespass 2) Obstructing running of train by squatting or picketing during rail roko agitation/ bandh - is under trail	Not APPLICABLE	Not APPLICABLE

✦ In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

ANNAMREDDY ADEEP RAJ



